RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 160 | జులై 11 శనివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nizamabad | Vol: 03 | Vol: 160 | July 11 Saturday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


ఆయిల్ పామ్ వైపు మొగ్గు చూపాలి 2

## పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జూన్ నెలలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. దీని ప్రభావంతో గురువారం నాడు రెండు దేశాలు పరస్పరం దాడులకు దిగాయి. గురువారం తెల్లవారుజామున ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రమే లక్ష్యంగా అమెరికా మిస్సైల్ దాడులకు తెగబడటంతో, ఆ అణు ప్లాంట్ ఆవరణలోని ఒక భవనం పూర్తిగా దెబ్బతింది. అమెరికా క్షిపణి దాడులకు దిగిన వెంటనే ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు (ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్) అప్రమత్తమై

➢ మిగతా 2వ పేజిలో..

## రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం



**ఖమ్మం జనసంఘర్షణ**

ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు ఆశీర్వాద సభ కాస్తా రాజకీయ ప్రచార వేదికగా మారింది. ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రకటించిన సీఎం, భవిష్యత్తులో తెలంగాణలో లోక్‌సభ స్థానాలు 17 నుండి 26కు పెరుగుతాయని, అందులో 20 స్థానాలను కాంగ్రెస్‌కు గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి పీఠంపై కూర్చోబెడతామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో తదుపరి అసెంబ్లీ ఎన్నికలు ముందస్తుగా 2028 డిసెంబర్‌లో జరగవని, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత స్థానాల సంఖ్య 119 నుంచి 182కి పెరుగుతుందని స్పష్టం చేశారు. ఆ తర్వాత 2029 మే-జూన్ నెలల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 117 కంటే ఎక్కువ సీట్లు సాధించి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని భద్రాచలం రాముడిపై ఒట్టు వేసి చెప్పారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని జగన్నాథపురంలో నిర్వహించిన ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా తుది విడత నిధులను బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతలకు బేడీలు వేసి రాక్షస పాలన సాగించారని, అందుకే ఖమ్మం ప్రజలు ఆ పార్టీని ఇక్కడ లేకుండా చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్ల కాలంలో రైతు సంక్షేమం కోసం రూ. 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. నాడు వరి

➢ మిగతా 2వ పేజిలో..

## 'కుకూ ఎలక్ట్రానిక్స్' ప్రతినిధులతో మంత్రి లోకేష్ చర్చలు



**అమరావతి జనసంఘర్షణ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన దక్షిణ కొరియా పర్యటన ఆరో రోజు విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ప్రసిద్ధ గృహోపకరణాలు, నీరు మరియు గాలి శుద్ధి పరికరాల తయారీ సంస్థ 'కుకూ ఎలక్ట్రానిక్స్' ప్రతినిధులతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలోని అనుకూలతలను వివరిస్తూ.. శ్రీసిటీలోని గృహోపకరణాల క్లస్టర్‌లో ఇప్పటికే అంబర్, ఈప్యాక్ డ్యూరబుల్, డైకిన్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వంటి దిగ్గజ సంస్థలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని లోకేశ్ పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో తయారవుతున్న ఏసీలలో 40 శాతం, టీవీలలో 35 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులు (స్కిల్డ్ వర్క్ ఫోర్స్) పుష్కలంగా అందుబాటులో ఉన్నారని, ఇక్కడి నుంచి ఆగ్నేయ ఆసియా, మధ్యప్రాచ్య దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేయడం ఎంతో సులువవుతుందని

➢ మిగతా 2వ పేజిలో..

## క్రికెట్ దిగ్గజానికి ప్రధాని మోడీ కానుక



**ఆస్ట్రేలియా జనసంఘర్షణ**

ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ స్టీవ్ వాకు ఒక అరుదైన కానుకను అందించి ఆశ్చర్యపరిచారు. దాదాపు ఇరవై ఏళ్ల క్రితం నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్టీవ్ వా ఆయనను కలిశారు. ఆనాటి మొదటి భేటీకి సంబంధించిన మధుర జ్ఞాపకాన్ని గుర్తుచేస్తూ, ఆ అరుదైన ఫోటోను ఫ్రేమ్ కట్టించి శుక్రవారం నాడు స్టీవ్ వాకు ప్రధాని బహూకరించారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (వీజ+)ను సందర్శించిన వేళ ఈ ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ స్వయంగా అందించిన ఈ వ్యక్తిగత బహుమతిని చూసి ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఎంతగానో మురిసిపోయారు.

➢ మిగతా 2వ పేజిలో..

## చైనాను వణికిస్తున్న తుఫాను

**బీజింగ్ జనసంఘర్షణ**

తీర ప్రాంతాన్ని వణికిస్తూ చైనా వైపు ఒక భారీ తుఫాను వేగంగా దూసుకొస్తోంది. తూర్పు తీర ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని వస్తున్న ఈ రక్కసి తుఫాను తీవ్రత అంతకంతకూ పెరుగుతుండటంతో అక్కడి వాతావరణ శాఖ గురువారమే ప్రాథమిక హెచ్చరికగా ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. వాతావరణ శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం, ఈ తుఫాను శనివారం నాడు మొదట తైవాన్‌ను తాకి, ఆ తర్వాత చైనాలోని ఫుజియన్, జెజియాంగ్ ప్రావిన్సుల వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 40 సెంటీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భీకర తుఫాను దూసుకువస్తున్న నేపథ్యంలో చైనా ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేసింది. తీర ప్రాంతాల్లో నివసిస్తున్న సుమారు 17 వేల మందిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, రంగంలోకి దిగడానికి 1.70 లక్షల మంది విపత్తు నిర్వహణ సిబ్బందిని సర్వసన్నద్ధం

➢ మిగతా 2వ పేజిలో..

# రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** వేస్తే ఉరని, కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అసత్యాలు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ లేదనే వారు ఒక్కసారి కరెంట్ తీగలు పట్టుకుంటే సలసల మాడిపోతారని ఎద్దేవా చేస్తూ, ఉచిత కరెంట్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ రైట్ అని పునరుద్ఘాటించారు. గతంలో బీఆర్ఎస్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో సినిమా కథలు చెబితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లను ఆన్ చేయాలని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలకు బుద్ధి లేదని, వాటిని ఆన్ చేస్తే భద్రాచల రాముడి ఆలయంతో పాటు 44 గ్రామాలు కొట్టుకుపోతాయని హెచ్చరించారు.

కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ మాయమాటలను తిప్పికొట్టి 64 సీట్లు గెలిచామని, ఆ తర్వాత ఉపఎన్నికల్లో మరో రెండు స్థానాలు గెలిచి, లోక్‌సభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌ను శూన్యానికి పరిమితం చేసి పాపాల భైరవుడైన కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేశామని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన అక్కసుతోనే ఇప్పుడు బావాబామ్మర్దులు (కేటీఆర్, హరీష్ రావు) ఊళ్లపై పడి తిరుగుతూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇంట్లో ఒకరిపై ఒకరికి నమ్మకం లేదని, బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారని కేటీఆర్ చెల్లెలే చెబుతోందని వ్యాఖ్యానించారు. హరీష్ రావు బీజేపీతో మంతనాలు జరుపుతున్నారో లేదో భద్రాచల రాముడిపై, అలాగే కారు పార్టీలోనే ఉంటారో లేదో కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. కేంద్రంలోని మోదీ, అమిత్ షా ద్వయం ఇతర పార్టీలను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తూ ఇప్పటికే తృణమూల్, ఆప్ వంటి పార్టీలను చీల్చారని, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లును ఆమోదింపజేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## ఆయిల్ పామ్ వైపు మొగ్గు చూపాలి

**సిద్దిపేట**

పస్తుత మార్కెట్‌లో ఆయిల్ పామ్ ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా దేశీయంగా సరఫరా లేదని, అందువల్ల రైతులందరూ ఈ పంట సాగు వైపు మొగ్గు చూపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల కోతుల బెడదతో పాటు ఆకస్మిక వాతావరణ మార్పుల వల్ల వచ్చే నష్టాలు కూడా ఉండవని ఆయన స్పష్టం చేశారు. నర్మెటలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ప్రస్తుతం 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని వెల్లడించారు. ఈ సాగును మరింత విస్తరింపజేసేందుకు ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులతో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

శుక్రవారం నాడు హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో నిర్వహించిన మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక నజరానాలు ప్రకటించారు. చిన్న గ్రామాల్లో కనీసం 100 ఎకరాల్లో ఈ పంట సాగును దాటిస్తే రూ.5 లక్షలు, అలాగే పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలకు పైగా సాగును ప్రోత్సహిస్తే రూ.10 లక్షల చొప్పున ఆయా గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎల్‌నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరవు కాటకాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమాన్ని కోరే ప్రతి ఒక్కరూ ఆయిల్ పామ్ సాగుపై అన్నదాతల్లో చైతన్యం తేవాలని కోరారు.

మరో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రస్తుత తరుణంలో దేశానికి ఆయిల్ పామ్ ఉత్పత్తి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇరాన్ యుద్ధ వాతావరణం వంటి అంతర్జాతీయ పరిణామాల వల్ల వంటనూనెల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో విదేశాల నుంచి పామ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటే ఆర్థికంగా భారం తప్పదని హెచ్చరించారు. ఈ ఇబ్బందులను అధిగమించాలంటే దేశీయంగా సొంత ఉత్పత్తిని పెంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటకు ఎక్కువ మొత్తంలో నీటి అవసరం ఉండదని, ఇప్పటికే చెన్నూరు ప్రాంతంలో కూడా రైతులు ఈ సాగు వైపు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. గత ఏడాది కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు లేకపోయినప్పటికీ ప్రభుత్వం అదనంగా 25 శాతం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. ఇదే వేదికపై ఆయన ఒక కీలక ప్రకటన చేస్తూ.. 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు పూర్తి చేసిన గ్రామాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చే రూ.5 లక్షల ప్రోత్సాహకానికి అదనంగా, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా తన వంతుగా మరో రూ.5 లక్షల నిధులను అందిస్తానని హామీ ఇచ్చారు.

# పశ్చిమాసియా లో యుద్ధ వాతావరణం

**మొదటిపేజీ తరువాయి..** ఎదురుదాడి ప్రారంభించాయి. ఈ తీవ్ర ఘర్షణల కారణంగా ఆయా ప్రాంతాలన్నీ భారీ పేలుళ్ల శబ్దాలతో దద్దరిల్లాయి.

ఇరాన్ అణు విద్యుత్ కేంద్రం ఉన్న బుషెహర్ ప్రాంతంతో పాటు చోగడక్, బందర్ అబ్బాస్, అలాగే వ్యూహాత్మక ఓడరేవు ఉన్న కొనారక్ ప్రావిన్స్‌లలో కూడా భారీ ఎత్తున పేలుళ్లు సంభవించినట్లు నివేదికలు అందుతున్నాయి. కేవలం అణు కేంద్రాలే కాకుండా, బుషెహర్ నగర శివార్లలో ఉన్న ఇరాన్ మిలిటరీ ప్రధాన కార్యాలయాన్ని కూడా అమెరికా మిస్సైళ్లు లక్ష్యంగా చేసుకున్నాయి. గత 48 గంటల్లో ఇరాన్ తీరప్రాంతాల్లోని దాదాపు 170కి పైగా సైనిక స్థావరాలపై అమెరికా సైన్యం విరుచుకుపడింది. అంతర్జాతీయంగా కీలకమైన హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్న ఇరాన్‌ను నియంత్రించేందుకే తాము ఈ సైనిక చర్యలు చేపట్టాల్సి వచ్చిందని అమెరికా స్పష్టం చేసింది.

# క్రికెట్ దిగ్గజానికి ప్రధాని మోడీ కానుక

**మొదటిపేజీ తరువాయి..** ఈ మెల్‌బోర్న్ పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానమంత్రులు స్థానిక యువ క్రీడాకారులతో కాసేపు ముచ్చటించారు. క్రికెట్, కబడ్డీ, ఆస్ట్రేలియన్ ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న అథ్లెట్లను అభినందిస్తూ వారిలో ఉత్సాహం నింపారు. ఇదే వేదికపై ఇరు దేశాల క్రీడా బంధాన్ని మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను కూడా ఇద్దరు నేతలు కలిసి ఆవిష్కరించారు.

మరోవైపు ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల క్రికెట్ అభిమానులకు ఒక అద్భుతమైన శుభవార్త అందింది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'బిగ్ బాష్ లీగ్' 2026-27 సీజన్ యొక్క ప్రారంభ మ్యాచ్‌ను ఈసారి భారతదేశంలో నిర్వహించబోతున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది. చెన్నైలోని ప్రముఖ ఎం.ఏ. చిదంబరం (చేపాక్) స్టేడియంలో డిసెంబర్ 12న మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య ఈ లీగ్ తొలి పోరు జరగనుంది. ఆస్ట్రేలియా సరిహద్దులు దాటి మరో దేశంలో ఒక బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ జరగనుండటం క్రికెట్ చరిత్రలో ఇదే మొట్టమొదటిసారి కావడం విశేషం.

## అబద్ధాలకు పేటెంట్ రేవంత్

**ఖమ్మం సభలో అబద్ధాలతో మభ్య పెట్టారు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. మాట తప్పడం, పార్టీలు మారడం రేవంత్‌రెడ్డి సంస్కృతి అని.. తనది కాదని విమర్శించారు. తమ ఇద్దరి రాజకీయ చరిత్రే దీనికి నిదర్శనమన్నారు. రేవంత్‌రెడ్డిలా ఒట్టు వేసి ఓ మాట.. వేయకుండా ఓ మాట చెప్పను. భద్రాద్రి రాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైందని నిలదీసారు. రాష్ట్రం సంగతి పక్కన పెట్టండి.. కనీసం ఖమ్మం జిల్లాలోనైనా రుణమాఫీ చేశారా అని అన్నారు. ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నారని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయలేని చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై రాజకీయంగా పోరాడండి.. రైతులపై కక్ష తీర్చుకోవద్దన్నారు.. అన్నదాతల శాపం నుంచి ఈ ప్రభుత్వం తప్పించుకోలేదని హరీశ్‌రావు అన్నారు. గోదావరిలో నీరు ఎత్తిపోసి రైతులను ఆదుకోవాల్సింది పోయి, భద్రాచలం మునుగుతదిన ఎలా చెబుతారని అన్నారు. గతంలో లేని ముప్పు ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నారు

## ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ బట్టబయలు

**ఈగిల్ ఫోర్స్ దాడిలో వ్యక్తి అరెస్ట్**

**హైదరాబాద్, జూలై10** : బాలానగర్‌లోని ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఈగల్ ఫోర్స్ టీం శుక్రవారం బట్టబయలు చేసింది. స్థానికంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ఆకాష్ అనే వ్యక్తిని ఈ టీం అరెస్ట్ చేసింది. అతడి ద్వారా మరో 29 మంది గంజాయి వినియోగదారులను అదుపులోకి తీసుకుంది. వీరందరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. దీంతో వారందరికీ పాజిటివ్ వచ్చింది. అలాగే 29 మంది నుంచి 17.8 గ్రాముల గంజాయిని ఈగల్ ఫోర్స్ టీం స్వాధీనం చేసుకుంది. రూ.500కు 5 గ్రాముల చొప్పున ఈ ముఠా గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో గుర్తించింది. పట్టుబడిన వారిలో 11 మంది సింగిల్ పేరెంట్ పిల్లలు కాగా మరో ముగ్గురు అనాథలు అని ఈ టీం వివరించింది. అలాగే ఫతేనగర్, ధూల్‌పేట్, నానక్‌రామ్‌గూడ ప్రధాన గంజాయి సరఫరా కేంద్రాలుగా ఉన్నాయని ఈ విచారణలో గుర్తించారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న 78 ఏళ్ల చంద్రమ్మ పరారీ ఉంది. ఇక పలువురు పరారీలో ఉన్నారని.. వారి కోసం గాలింపు చర్యలు

# 'కుకూ ఎలక్ట్రానిక్స్' ప్రతినిధులతో మంత్రి లోకేష్ చర్చలు

**మొదటిపేజీ తరువాయి..** నమ్మకమైన తయారీ భాగస్వామిగా ఎదుగుతోందని స్పష్టం చేశారు. ఈ సానుకూల అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, ఏపీలోని శ్రీసిటీలో లేదా తిరుపతి పరిసర ప్రాంతాలలో తమ సరికొత్త గృహోపకరణాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కుకూ ఎలక్ట్రానిక్స్ సంస్థకు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆ సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన ప్రతిపాదనలను తాము పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలోనే భాగంగా దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్, పాసివ్ కాంపోనెంట్స్ తయారీ సంస్థ 'మోటివ్ లింక్' సీఈవో కిమ్ కి-హాన్, ఇంటర్నేషనల్ సేల్స్ అండ్ రీసెర్చ్ జనరల్ మేనేజర్ బైద్య శర్మలతో కూడా మంత్రి లోకేశ్ భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు.

# చైనాను వణికిస్తున్న తుఫాను

**మొదటిపేజీ తరువాయి..** పాటు, క్రీడా పోటీలను వాయిదా వేశారు. ఉద్యోగులందరూ ఇళ్ల నుంచే పనిచేయాలని (వర్క్ ఫ్రమ్ హోమ్) ఆదేశిస్తూ, ప్రజలంతా భారీ వర్షాలు, ఈదురు గాలుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది.

మరోవైపు తైవాన్‌లోనూ ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించి రక్షణ చర్యలు చేపట్టింది. తుఫాను ముప్పు కారణంగా ఆ ప్రాంతంలో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో ఇప్పటికే విమానాల రాకపోకలు నిలిచిపోగా, హాంకాంగ్ ఎయిర్‌లైన్స్ మరియు గ్రేటర్ బే ఎయిర్‌లైన్స్ సంస్థలు తమ పలు సర్వీసులను రద్దు చేశాయి. మరికొన్ని విమానాలను సురక్షిత ప్రాంతాలకు దారి మళ్లిస్తూ విమానయాన సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి.

## కూకట్‌పల్లి ముత్తూట్‌లో భారీ మోసం

**ఖాతాదారుల బంగారానికి రెక్కలు**

**పక్కదారి పట్టించిన మేనేజర్ ప్రియాంక రెడ్డి**


**రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

**హైదరాబాద్,** : హైదరాబాద్ కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ ప్రియాంకరెడ్డి వినియోగదారుల బంగారాన్ని మరో సంస్థలో తాకట్టుపెట్టారు. తద్వారా కోట్ల రూపాయలు దారి మళ్లించినట్లు సమాచారం. ఈ మోసానికి పాల్పడ్డట్లు గుర్తించడంతో వ్యవహారం బయటపడింది. తాకట్టుపెట్టిన బంగారం ఇప్పించాలని పలువురు వినియోగదారులు ప్రియాంకను నిలదీశారు. ఆమె పొంతనలేని సమాధానాలు చెప్పడంతో భారీ మోసం బయటపడింది. ఈ ఘటనపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో వినియోగదారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెందిన ప్రియాంకరెడ్డి.. కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ముత్తూట్‌లో బంగారం డిపాజిట్ చేస్తే రూ.1.40 వడ్డీకి రుణాలు ఇస్తుంటారు. ప్రియాంక మాత్రం 50 పైసలకే ఇస్తానని నమ్మబలికి వినియోగదారులను బురిడీ కొట్టించింది. ఆ వడ్డీ ముత్తూట్‌కు కాకుండా సొంత ఖాతాకు జమచేయించుకునేది. తీసుకున్న రుణంపై టాపప్ ఇప్పిస్తానంటూ ఓటీపీలు చెప్పించుకుని మరో మోసానికి తెరలేపింది. టాపప్ ద్వారా వచ్చే డబ్బును వినియోగదారులకు చేరకుండా తన ఖాతాలోకి మళ్లించుకునేది. ఈ క్రమంలో తనతో పాటు ముత్తూట్‌లో పనిచేసేవారితో పక్కనే మరో ఫైనాన్స్ సంస్థ ప్రారంభించింది. ముత్తూట్ వినియోగదారులకు తెలియకుండానే డిపాజిట్ చేసిన బంగారు ఆభరణాలను ఆ సంస్థలో డిపాజిట్ చేయించేది. అనంతరం ఇతర సంస్థలకు అధిక వడ్డీలకు ఇస్తూ సొమ్ము చేసుకునేది. ఓ వృద్ధుడు తాను

తీసుకున్న రుణం తీర్చి బంగారు ఆభరణాలు తీసుకునేందుకు గురువారం సంస్థ వద్దకు వచ్చారు. రుణం చెల్లించిన తర్వాత ఎంతకీ ఆభరణాలు ఇవ్వకపోవడంతో ఆయన ప్రియాంకరెడ్డిని నిలదీశారు. గమనించిన కొందరు వినియోగదారులు కూడా మేనేజర్‌ను ప్రశ్నించారు. చివరికి మోసపోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామని ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆడిట్ చేయిస్తే ఎంత మోసం జరిగిందో తెలిసే అవకాశం ఉందన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- **భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ.**




ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10 (జన సంఘర్షణ)
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి,అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు,చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు,తొలగింపు,సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతి మాసింగ్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎన్నికల విభాగం సూపరింటెంట్ గఫార్ ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ప్రియ నాయకుడు ఎన్.రామ్‌చందర్ రావుకి హృదయపూర్వక అభినందనలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10 (జన సంఘర్షణ)
బిజెపి నాయకుడు ఎన్. రామ్‌చందర్ రావు, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఒక విశిష్టమైన సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు. మీ చురుకైన నాయకత్వం, సంస్థాగత బలం, వినయం, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాల పట్ల మీ అచంచల నిబద్ధత తెలంగాణ అంతటా లక్షలాది కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని నింపాయి. కేవలం ఒక సంవత్సరంలోనే, మీ మార్గదర్శకత్వం పార్టీ సంస్థను మరింత బలోపేతం చేసింది, కార్యకర్తల్లో విశ్వాసాన్ని పెంపొందించింది, మరియు సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కావిశ్వాస్,సబ్కా ప్రయాస్ అనే దృష్టిని మరింత బలపరిచింది. మీ అందుబాటు, అంకితభావం అలసటలేని కృషి ప్రతి బీజేపీ కార్యకర్తను మరింత నిబద్ధతతో, దృఢ సంకల్పంతో సమాజ సేవ చేయడానికి ప్రేరేపిస్తున్నాయి. బీజేపీ తెలంగాణను మరింత ఉన్నత శిఖరాలకు, చారిత్రాత్మక విజయాలకు నడిపిస్తూ మీరు మంచి ఆరోగ్యం,శక్తి, ఇంకా ఎన్నో విజయవంతమైన నాయకత్వ సంవత్సరాలతో ఆశీర్వదింపబడాలని కోరుకుంటున్నాము. మరొక్కసారి అభినందనలు, రామ్‌చందర్ రావు! భారత్ మాతా కీ జై!?వందే మాతరం!?జై బీజేపీ! పంజ విజయ్ కుమార్.



# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం..

- **ఆపరేషన్ ముస్కాన్-XIIలో పది రోజుల్లో 34 మంది చిన్నారుల రక్షణ.**
- **జిల్లా వ్యాప్తంగా 22 కేసుల నమోదు.**
- **ఆర్థిక ఇబ్బందులు ఉన్న చిన్నారులకు ప్రభుత్వ హాస్టళ్లలో ప్రవేశం కల్పిచేలా చర్యలు తీసుకుంటాం.**
- **పిల్లల చేతుల్లో పనిముట్లు కాదు. పుస్తకాలే ఉండాలి.**
- **అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**
- **నిర్వహించిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10 (జన సంఘర్షణ)
రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు, వ్యాపార సముదాయాలు తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వెంటనే రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి, అనంతరం తల్లిదండ్రులకు లేదా అవసరమైతే సంరక్షణ గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల బాల్యం విద్యకే అంకితం కావాలని, వారి భవిష్యత్తు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. చదువుకోవడానికి ఆర్థిక స్తోమత సహకారంతోనే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఆపరేషన్ ముస్కాన్-XII ప్రారంభమైనప్పటి నుంచి పది రోజుల వ్యవధిలో జిల్లాలో 34 మంది చిన్నారులను రక్షించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచిన అనంతరం వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగించినట్లు తెలిపారు.అలాగే జిల్లా వ్యాప్తంగా 22 కేసులు నమోదు చేసినట్లు పేర్కొంటూ బాల కార్మికులను పనిలో ఉంచుకునే యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రత్యేక కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ప్రతిరోజూ మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను







ముస్కాన్-XII కార్యక్రమం మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా కొనసాగుతోందని,బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి శాఖ సమిష్టిగా కృషి చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన వివిధ శాఖల సమన్వయ లేని పిల్లలను ప్రభుత్వ వసతి గృహాల్లో (హాస్టళ్లలో) చేర్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, ప్రతి బాలుడి బాల్యం పాఠశాలకే అంకితం కావాలని పిలుపునిచ్చారు. పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, జిల్లా ప్రజల గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ జార్జ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సతేంద్ర ప్రసాద్,విద్యాశాఖ, కార్మికశాఖ అధికారులు, ఎన్జీఓ ప్రతినిధులు, అలాగే రెండు డివిజన్‌లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ బృందాలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మరణించిన లత కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

- **కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీల గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10: (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ భార్య లత ఉరి వేసుకుని మరణించారు. ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి పిల్లలకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఇక ముందు కూడా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు లతా జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కన్నీరు మున్నిరైనారు.ఇట్టి కార్యక్రమానికి పి ఎ సి ఎస్ సొసైటీ అధ్యక్షుడు మహేందర్ , గ్రామ ఉపాధ్యక్షుడు శేఖర్, రాజు, సురేష్, బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్ వాలంటీర్ల నమోదు

- **జిల్లా యోజన క్రీడల నిర్వహణ అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు.**



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 10 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న మై భారత్ కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లాలో వాలంటీర్లను నియమించనున్నట్లు జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. ఎంపికైన వాలంటీర్లు ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుధ్యం, లింగ సమానత్వం తదితర సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు ప్రచారాలకు నేతృత్వం వహించాల్సి ఉంటుంది. అలాగే అత్యవసర పరిస్థితుల్లో లేదా వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పరిపాలనకు సహకరించాల్సి ఉంటుంది.
అర్హతలు: కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 01-04-2025 నాటికి వయస్సు 18 నుండి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. రెండు సంవత్సరాల కాలానికి నెలకు రూ.5,000/- ఆల్-ఇన్‌క్లూసివ్ గౌరవ వేతనం చెల్లించబడుతుంది. రెగ్యులర్ విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు కాదు

**దరఖాస్తు విధానం:**

ఆసక్తి గల అభ్యర్థులు దిగువ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: https://mybharat.gov.in/pages/ny_corps_gjt తెలంగాణలో దరఖాస్తుకు చివరి తేదీ: 20-07-2026
గమనిక: ఇది ఎలాంటి పెయిడ్ ఉద్యోగం లేదా కాంట్రాక్టు ఉద్యోగం కాదు. దీని ద్వారా ప్రభుత్వం లేదా మై భారత్‌లో ఉద్యోగం పొందడానికి వాలంటీర్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లభించదు.జిల్లాలోని 10 బ్లాకులు కింది విధంగా ఉన్నాయి: క్ర.సం.1.అల్లాదుర్గ్ - శంకరంపేట్ (ఆర్) 2.చేగుంట - నర్సింగ్ 3.కౌడిపల్లి - కొల్చారం 4.మెదక్ - హవేలి గణపూర్ 5.పాపన్నపేట - తేకుమట్ల 6.రామాయంపేట - నిజాంపేట 7.రేగోడ్ - చిలిప్‌చేడ్ 8.శంకరంపేట(ఎ) - యెల్దుర్తి 9.శివ్వంపేట - నర్సాపూర్ 10.తూప్రాన్ - మనోహరాబాద్ మరిన్ని వివరాలకు జిల్లా యువజన అధికారి కార్యాలయం, సిద్దిపేట (మెదక్ ) (కోటిలింగాల ఆలయం సమీపంలో) సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నంబరు: 9650889829 సంప్రదించాలన్నారు.

## శ్రీ శైలంలోని మల్లికార్జున స్వామి వారిని తన జన్మదినోత్సవం సందర్భంగా దర్శించుకున్న మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10: (జన సంఘర్షణ)



గురువారం ఉదయం తెల్లవారుజామున శైలక్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం నల్లమల అడవులలో కొండగుట్టలమధ్య గల శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రన్నీ మరియు అక్కడే ఉన్నటువంటి సాక్షి గణపతి ,భ్రమరాంబిక అమ్మవారిని మెదక్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆరేళ్ళ.మల్లికార్జున్ గౌడ్.ఈ సందర్భంగా వారు మెదక్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలు సిరి సంపదలు తో సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాల లో ఒకటైన ఆలయాన్ని తన జన్మదినోత్సవం రోజున దర్శించుకోవడం అదృష్టంగా వారు భావించారు.
- వారితో యువ న్యాయవాది జీవన్ రావు కౌన్సిలర్ దీపక్ కుమార్ , సెక్రటరీ జనరల్ గడ్డమీది కృష్ణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా. నరేందర్ రామాయంపేట, యువ నాయకులు కసాపురం కిరణ్, చేదల అరుణ్, అరుణ్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## గుల్పర్తి గ్రామంలో సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన

- **రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10 (జన సంఘర్షణ)




మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ని 7వ వార్డు గొలిపర్తి గ్రామంలో సీజనల్ వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా గతంలో గొలిపర్తి గ్రామంలో 4 గురు డెంగ్యూ మలేరియా వ్యాధి బారిన పడ్డారు కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా డాక్టర్స్ మరియు చైర్మన్ మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటిలో నిల్వ ఉన్న కుండీలు, ఏవైనా పాత టైర్స్, ఇంకేమన్న పాత వస్తువులు ఉన్న తీసివేయాలని అన్నారు.అలాగే రోడ్డుపై గుంతలు పడి నీరు నిల్వ ఉన్నట్లయితే మున్సిపల్ ఆఫీస్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, కౌన్సిలర్స్ గుగులోత్ రవి,పుట్టి సందీప్, దేవుని రంజిత్, డి సి సి ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి, డి సి సి కార్యదర్శి పోచమ్మల గణేష్,మాజీ పట్టణ అధ్యక్షుడు దాకి స్వామి, మాజీ కౌన్సిలర్ బొర్ర అనిల్, సీనియర్ నాయకులు చింతల స్వామి, తొంటవాలి యాదగిరి, పరశురాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు విరాట్, భాను, నరేందర్, సుధీర్ గౌడ్, గణేష్, నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
శనివారం
11 జులై 2026

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి

- కలెక్టర్ ప్రతిమాసింగ్.
- క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణపై ఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీట్ నిర్వహణ.
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్.






ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 10 (జన సంఘర్షణ)
పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తూ,నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ఎస్ఐఆర్ లో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ క్షేత్రస్థాయిలో సర్ నిర్వహణ పై ఆర్డీవోలకు తాసిల్దారులకు గూగుల్ మీరు ద్వారా ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను జిల్లాలో పారదర్శకంగా చేపట్టాలని ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ వివరాల, నమోదు ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయ్యింది, ఓటర్లు అందరికీ ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయిందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేని ఓటర్లకు కూడా సమాచారం అందించాలని, గడువు లోపు వారు తమ ఎన్యూమరేషన్ ఫారంలు తిరిగి అందించేలా చూడాలన్నారు. జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారి ఎన్యూమరేషన్ ఫారంలను జాగ్రత్తగా పరిశీలించాలని, వివరాలు సరి చూసుకున్న మీదట వారి కుటుంబ సభ్యుడి సంతకంతో తీసుకోవచ్చని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వివరాల డిజిటలైజేషన్ ను ఏకకాలంలో సమాంతరంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపర్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా నిర్ధారణ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.. ఓటర్లతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ఓటరు మ్యాపింగ్ విషయంలో సహకారం అందించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ దగ్గర ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తిస్తూ, ఓటరు జాబితాలో మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, సకాలంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు బీఎల్ఓ లకు తగిన సహకారం అందించాలని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఎన్నికల సూపరిండెంట్ గఫార్, ఆర్డీవోలు, తాసిల్దారులు ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ ఆశాడ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- మంత్రి కొండా సురేఖ..!






హైదరాబాద్/జూలై 10/(జన సంఘర్షణ)
పండుగల సందర్భాల్లో హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి యావత్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నది..! జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాడ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనయితీగా వస్తున్నది...! భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని, నిండు మనసుతో ప్రభుత్వాన్ని దీవించి, సంతృప్తిగా ఇళ్లకు తిరిగి వెళ్లేలా అన్ని ప్రభుత్వ శాఖలు కలసికట్టుగా పని చేయాలి..! దైవానికే అంకితమైన శివసత్తులకు బోనాల సమర్పణలో అన్ని శాఖలు సహకరించాలి...! గోల్కొండ కోటలో జరిగిన జగదాంబికా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీమతి కొండా సురేఖ దిశా నిర్దేశం...! అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆషాడ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ !!హైదరాబాద్‌లో ప్రతి ఏటా నిర్వహించే ఆశాడ బోనాల ఉత్సవాలు ఇక్కడి గంగా జమున తెహజీబ్ ప్రత్యేకతను చాటుతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ గారు అన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో బోనాల ఉత్సవాల నిర్వహణ, ముస్లిం పండుగల సందర్భాల్లో హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి యావత్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదని మంత్రి అన్నారు..! ఈ రోజు హైదరాబాద్ లోని గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారి దేవస్థానంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు మంత్రి సురేఖ దిశానిర్దేశం చేశారు...! ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, జిహెచ్ఎంసి, ఐ అండ్ పి ఆర్ తదితర శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు...! ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గోల్కొండ జగదాంబికా అమ్మవారి చారిత్రక నేపథ్యాన్ని వివరించారు...! అనంతరం వారు మాట్లాడుతూ.. జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాడ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనయితీగా వస్తున్నదని అన్నారు. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరిగే గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సంపూర్ణ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు...! జూలై 16న లంగర్ హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే అమ్మవారి బోనం సమర్పణ, తొట్టెలు రథం ఊరేగింపు, మెట్ల పూజకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి జూలై 16, 19, 23, 26, 30, ఆగష్టు 2,6,9,13 తేదీల్లో నిర్వహించే ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, క్యూ లైన్లు, బారికేడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక, ప్రత్యేక బస్సులు తదితర ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని స్పష్టం చేశారు...! దేవాలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు...! భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా గోల్కొండ కోట పరిధిలోని రహదారులు, మెట్లు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్లు, సూచిక బోర్డులు, షెడ్లు తదితర సౌకర్యాలు ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అలాగే భక్తుల దర్శనం సాఫీగా సాగేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని ఆదేశించారు...!
బోనాల ఉత్సవాలు కొనసాగినన్ని రోజులు పోలీస్ శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. భక్తుల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనుమానితుల ఫొటోలతోకూడిన వాల్ పోస్టర్లను ప్రదర్శిస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు...! జిహెచ్ఎంసి కాలపరిమితిని నిర్దేశించుకుని పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి నిర్దేశించారు. విద్యుత్ శాఖ కరెంటు వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. పరిశుభ్రత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు గర్భిణీలు బాలింతల విషయంలో అన్ని శాఖలు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కొండ సురేఖ ఆదేశించారు...! దైవానికే అంకితమైన శివసత్తులకు బోనాల సమర్పణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సహకరించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని, నిండు మనసుతో ప్రభుత్వాన్ని దీవించి, సంతృప్తిగా ఇళ్లకు తిరిగి వెళ్లేలా అన్ని ప్రభుత్వ శాఖలు కలసికట్టుగా పని చేయాలని మంత్రి సురేఖ ఆదేశించారు...!గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని పేర్కొన్న మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాలా కట్టుబడి ఉందని తెలిపారు...! ఈ సందర్భంగా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆషాడ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్ ను మంత్రి కొండా సురేఖఆవిష్కరించారు...!!


**గోల్కొండ జగదాంబికా అమ్మవారి దేవస్థానానికి వచ్చిన మంత్రి**

కొండా సురేఖకి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి సురేఖ ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జగదాంబికా అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వర్షాలతో, పాడిపంటలతో పచ్చగా వుండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ అమ్మవారిని ప్రార్థించారు...!

# బడిలో విద్యార్థులు ఉండగానే కూలిన పైకప్పు...

- బడిలో విద్యార్థులు ఉండగానే కూలిన స్కూల్ పైకప్పు

నాగర్‌కర్నూల్ జిల్లా/జూలై 10/(జన సంఘర్షణ)
తెలంగాణలో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రమాదం చోటుచేసుకుంది. విద్యార్థులు తరగతిలో ఉండగానే నాలుగో తరగతి గది పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. అయితే ఉపాధ్యాయుడు సత్యనారాయణతో పాటు 15 మంది విద్యార్థులు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. సుమారు 70 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. గోడల మధ్య రావి చెట్లు పెరగడం, వర్షాకాలంలో గదుల్లోకి నీరు చేరడం, పెచ్చులు ఊడిపడటం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. అధికారులు స్పందించి పాఠశాలను సురక్షిత ప్రాంతానికి మార్చాలని కోరారు.



# కోటగిరిలో సర్ సర్వేలో బిఆర్ఎస్ నేతలు

కోటగిరి/జూలై 10/(జన సంఘర్షణ)




కోటగిరి మండల కేంద్రంలో సర్ ప్రత్యేక సర్వే లో శుక్రవారం బి.ఆర్.ఎస్ నేతలు పాల్గొన్నారు మండల కేంద్రంలోని రచ్చ గల్లీలో 37వ బూతు లో సర్వేలో పాల్గొన్నారు సర్వే ఫారంలను నింపి ప్రజలకు అవగాహన కల్పించారు సర్వేలో కావలసిన ఓటరు గుర్తింపు కార్డులు ఆధార్ కార్డులు పాస్ ఫోటో సైజ్ ఫోటోలను అతికించి సర్వే పారాలను నింపారు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు సర్ సర్వేలో పాల్గొని ప్రజలకు సహకరించాలి అని మండల బిఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్ కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వడ్ల ఉమాకాంత్ వడ్ల విజయ్ బి ఎల్ ఓ పత్తి రాజు తదితరులు పాల్గొన్నారు

# భర్త వేధింపులు తాళలేక భార్య చేతిలో భర్త హత్య..

- పెద్దపల్లి జిల్లాలో విషాదం

పెద్దపల్లి జిల్లా/, జూలై 10:/(జనసంఘర్షణ)



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కదంబపూర్ (కాశిపల్లి) గ్రామంలో కుటుంబ కలహాలు విషాదాంతానికి దారితీశాయి. భర్త వేధింపులు భరించలేక భార్య అతడిని మట్టి పెల్లలతో కొట్టి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కదంబపూర్ (కాశిపల్లి) గ్రామానికి చెందిన సయ్యద్ గోరేమియా, అతని భార్య గోరిబీ మధ్య గత ఏడాది కాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గోరేమియా కొంతకాలంగా జగిత్యాలలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండు రోజుల క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చాడుగురువారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన గోరేమియా, భార్యతో మరోసారి గొడవకు దిగినట్లు సమాచారం. తరచూ జరుగుతున్న వేధింపులు తట్టుకోలేక ఆగ్రహానికి గురైన గోరిబీ, ఇంట్లో ఉన్న మట్టి పెల్లలతో భర్త తలపై బలంగా కొట్టింది. తీవ్రంగా గాయపడిన గోరేమియా అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈకేసులో భార్య గోరిబీతో పాటు కుమారుడు సయ్యద్ అలీని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రాథమిక విచారణలో భర్త వేధింపుల కారణంగానే ఈ హత్య జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# బాన్సువాడ ఎంపీ ఓ సస్పెన్షన్

బాన్సువాడ/జులై 10/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల పంచాయతీ అధికారి నాగరాజు ను సస్పెండ్ చేస్తు జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పర్యవేక్షణ నిర్లక్ష్యంపై ప్రభుత్వం సీరియస్ గా ఉన్న విషయం తెలిసిందే. బాన్సువాడ మండలం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై జరిగిన సమీక్షలో పురోగతి, విధుల నిర్లక్ష్యం కారణంగా ఎంపిఓ పై వేటు వేశారు. నాగరాజును హైదరబాద్ లోని పంచాయతీ రాజ్ కమిషనర్ కు సరెండర్ చేసినట్లు తెలిసింది.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి 15వ దేవాలయం వార్షికోత్సవము...




పోతంగల్..../ జులై 10/(జన సంఘర్షణ)
పోతంగల్ మండలంలోని హంగార్గా గ్రామంలో, ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా గ్రామంలో,శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వార్షికోత్సవ15 వా వార్షికోత్సవం, ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేక కార్యక్రమాలు , విశిష్ట పూజలు, హోమం పూజలు, అనంతరం గ్రామస్తులు, దేవాలయంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## పాఠశాల యందు రాజు పటేల్ హంగర్‌చే మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు టెక్స్ట్ బుక్ కవర్స్ (సుమారుగా12000)ను ఇవ్వడం

పోతంగల్/జూలై 10/(జన సంఘర్షణ)



ఈరోజు పోతంగల్ పాఠశాల యందు రాజు పటేల్ హంగర్‌చే మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు టెక్స్ట్ బుక్ కవర్స్ (సుమారుగా12000)ను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల విద్యాధికారి సాయిల్ సార్ మాట్లాడుతూ.. రాజు పటేల్ సహృదయంతో ఉదార స్వభావంతో పిల్లలకు ఈ విధమైన సహాయ సహకారాలు అందించినందుకు మండలంలోని ఉపాధ్యాయుల తరఫున విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలుపటం జరిగినది. ఈ కార్యక్రమంలో హంగర్‌గా గ్రామ మాజీ సర్పంచ్ విజయ పటేల్, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్ కిరణ్ బాబు, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## మద్యం మత్తులో.. ఆర్టీసీ బస్సునే ఎత్తుకెళ్లాడు

- ఓ వ్యక్తి మద్యం మత్తులో ఏకంగా ఆర్టీసీ బస్సును చోరీ చేశాడు.
- ఈ ఘటన జనగామ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది

జనగామ/జులై 10/(జన సంఘర్షణ)




జనగామ బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ఆర్టీసీ అద్దె బస్సును పాలకుర్తికి చెందిన వెంకన్న అనే వ్యక్తి మద్యం మత్తులో దొంగిలించాడు. బస్సును స్టార్ట్ చేసి సూర్యాపేట వైపు సుమారు 21 కిలోమీటర్లు వేగంగా వెళ్లాడు. సింగరాజుపల్లి టోల్ గేట్ వద్దకు రాగానే బస్సు అదుపు తప్పి సిమెంట్ దిమ్మెను బలంగా ఢీకొని ఆగిపోయింది. దీంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు బస్సును స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**దొంగకు దేహశుద్ధి.....**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం మారుతినగర్‌లో గురువారం అర్ధరాత్రి దొంగలు తీవ్ర కలకలం సృష్టించారు. ఇద్దరు దొంగలు ఓ ఇంట్లోకి చొరబడి చోరీకి యత్నించారు. అయితే వారి అలికిడికి స్థానికులు లేచి అప్రమత్తం అయ్యారు. ఒకరిని చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మరొక దొంగ తప్పించుకొని పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మరో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

కామారెడ్డి/జూలై 10/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ బీసీ బాలుర వసతిగృహంలో పదో తరగతి విద్యార్థి గురువారం అర్ధరాత్రి రబ్బర్ బ్యాండ్లతో మెడకు చుట్టుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. గమనించిన వార్డెన్ వెంటనే అడ్డుకొని, కామారెడ్డి జీజీహెచ్కు తరలించడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. గాంధారి (వీ) బ్రాహ్మణపల్లికి చెందిన ఈ విద్యార్థి, హాస్టల్లో ఉండటం ఇష్టం లేకనే ఒంటరితనంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## కామారెడ్డి: పోలీసులకు హ్యాట్సాఫ్.. లైవ్ వీడియో

సదాశివనగర్/జూలై 10/(జన సంఘర్షణ)



కామారెడ్డి (డి) సదాశివనగర్ (ఎం) మర్కల్ క్రాస్ రోడ్ వద్ద నిన్న ఓ ప్రైవేట్ బస్ టైర్ పేలడంతో అదుపుతప్పింది. ఈ క్రమంలో పెను ప్రమాదాన్ని కానిస్టేబుల్ రంజిత్, హోంగార్డ్ వేణు చాకచక్యంగా ఆపగలిగారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే వెళ్లి వెనుక నుంచి వచ్చే వాహనాల వేగాన్ని నియంత్రించగలిగి ఆపేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో పోలీసులకు హ్యాట్సాఫ్ అంటూ పలువురు ప్రశంసిస్తున్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి

- ఈనెల 13 నాడు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ( ఎన్.డి.డి).
- జిల్లాలో 1-19 సంవత్సరాల.1,81,425 మంది పిల్లలు గుర్తింపు.
- 2,36,400 ( రెండు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల ) అల్బెండజోల్ మాత్రలు సిద్ధం.
- 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ టాబ్లెట్లు వేయించడం.
- చేతుల శుభ్రత వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు.
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గణేశ్వర్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10 (జన సంఘర్షణ)

ఈనెల 13 తారీకున నిర్వహించే . జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లాలో ఈ కార్యక్రమా నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గణేశ్వర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 13 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ( నేషనల్ డీ - వార్మింగ్ డే) సంధర్భంగా 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలుఇవ్వాలన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంభందించిన ట్రైనింగ్ లను పి.హెచ్.సి.లలో పూర్తి చేశామని , వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు , కళాశాలలలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవగాహన కల్పిస్తున్నారని, జిల్లాలో1-19 సంవత్సరాల పిల్లలు 181425 ( లక్షా ఎనభై ఒకవేయి నాలుగు వందల ఇరవై ఐదు ) వుండగా 236400 ( రెండు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల ) అల్బెండజోల్ మాత్రలు సిద్ధంగా ఉంచామని, అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరిపడ మాత్రలను పంపించామని, ఉదయం స్కూల్ లో ప్రార్థన చేసిన తర్వాత పిల్లలకు చేతుల పరిశుభ్రత, అల్బెండజోల్ మాత్రల గురించి తెలియజేయాలన్నారు. ఈనెల 13వ తేదీన మాత్రలు వేసుకోని పిల్లలకు తేది: 20.07.2026 నాడు మాపప్ కార్యక్రమం. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు , ఆశ కార్యకర్తలు పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అల్బెండజోల్ మాత్ర - కడుపులో పెరిగే నులిపురుగులను నిర్మూలిస్తుంది. పిల్లలలో మంచి ఎదుగుదలతో పాటు చురుగ్గా, మానసిక శారీరక ఆరోగ్యంగా వుంటారు. అల్బెండజోల్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. నిపుణులైన పిల్లల వైద్యుల సేవలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు.గోర్లు శుభ్రంగాను, చిన్నవిగా వుండాలని, శుభ్రమైన నీటినే త్రాగాలని, తినే పదార్థాలపై మూతలు పెట్టాలని, పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, భోజనం చేసేముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ మల విసర్జన చేయరాదన్నారు. మరుగుదొడ్డిని ఉపయోగించాలని, పాదరక్షలు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కడుపులో నులి పురుగులు వుంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధి సరిగ్గా ఉండకపోవడం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బలహీనత, బరువు తగ్గడం మొదలైన అనేక సమస్యలు వుంటాయని,




నులిపురుగుల నిర్మూలన ( అల్బెండజోల్ మాత్ర ) వల్ల చదువులు, ఆట పాటల్లో చురుగ్గా వుండడం ,మెరుగైన రక్తహీనత, మెరుగైన పోషకాహార స్థితి, పాఠశాలలో మెరుగైన హాజరు ( డ్రాప్ అవుట్ లేకపోవడం) మొదలైన అనేక ప్రయోజనాలు వున్నందున ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వొకేషనల్ కళాశాలలు, రిహాబిలిటేషన్ సెంటర్లు, రెస్క్యూ హోమ్స్, లేబర్ , మైగ్రెంట్, స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్స్, చైల్డ్ కేర్ హోమ్స్ , అనాధ ఆశ్రమాలు, అంగన్వాడి సెంటర్లు అన్నీ చోట్ల వుండే పిల్లల కోసం ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ,మీ పిల్లలను నులిపురుగుల ( సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మంతీస్ )నుండి రక్షించాలని, 13 తేది నాడు అల్బెండజోల్ మాత్రలు వేసుకోని పిల్లల కోసం 20 వ తేది నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని, జిల్లా అధికారులు , మీడియా, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, తలిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ .గణేశ్వర్ తెలిపారు.

## బోధన్ చేనేత సహకార సంఘం ఎన్నికలు..

- బోధన్ చేనేత సహకారసంఘం పాలకవర్గ ఎంపిక


బోధన్/జూలై 10/(జన సంఘర్షణ)



సంఘం పాలకవర్గ ఎంపికకు శుక్రవారం ఓటింగ్ ప్రారంభమైంది. 298 మంది సభ్యులు గల బోధన్ చేనేత సహకార సంఘ పరిధిలో వర్ని కోటగిరి రుద్రూర్ బోధన్ మండలాలకు చెందిన చేనేత కార్మికులు తమ కోర్టు హక్కును వినియోగించుకోనున్నారు. 21 మంది సభ్యులు పోటీలో ఉన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ఐజీ ఆఫీస్ అకౌంటెంట్ ఆత్మహత్య

నిజామాబాద్/జూలై 10/(జన సంఘర్షణ)



నిజామాబాద్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మండల జగదీశ్ (61) అనే వ్యక్తి తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు. ఐజీ ఆఫీసులో అకౌంటెంట్గా పనిచేస్తున్న జగదీశ్.. తన భార్య మరణం తర్వాత కొంతకాలంగా ఒంటరిగా ఉంటూ తీవ్ర మనస్తాపంతో, ఎవరితోనూ కలవకుండా ఉండేవారని స్థానికులు తెలిపారు. ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో గమనించిన పొరుగువారు పోలీసులకు సమాచారం అందించగా వారొచ్చి దర్యాప్తు చేస్తున్నారు.


## ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలను త్వరితగతిన బి.ఎల్.ఓలకు అందించాలి

- ఎస్ఐఆర్ అమలులో అలసత్వం ప్రదర్శించిన సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ
- బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ బీఎల్ఓ లకు సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ అర్బన్/జూలై 10/(జన సంఘర్షణ)




ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలను తగిన వివరాలతో పూరించి త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటర్లకు సూచించారు. వివరాలను డిజిటలైజేషన్ చేయాల్సి ఉన్నందున, నిర్ణీత గడువు వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఫారాలను నింపి బీ.ఎల్. ఓలకు సమర్పించాలని ఓటర్లను కోరారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటి కమిషనర్ పవన్ కుమార్ శర్మ న్యూడిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డితో పాటు అన్ని జిల్లా కలెక్టరతోఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల వారీగా ఎస్.ఐ.ఆర్ అమలులో ఇప్పటివరకు సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకుని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు.




ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వాటి వివరాలను డిజిటలైజ్ చేయడంలో వెనుకంజలో ఉన్న సూపర్వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పురోగతి చూపని నిజామాబాద్ అర్బన్ పరిధిలోని ముగ్గురు సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్.ఐ.ఆర్ అమలు తీరును తేలికగా తీసుకోరాదని, నిర్ణీత గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని వారిపై ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువు సమీపించిన దృష్ట్యా శని, ఆదివారాలు సెలవు దినాలలో కూడా పని చేయాలని తేల్చి చెప్పారు. వచ్చే సోమవారం నాటికి అర్బన్ లో 35 శాతం, రూరల్ నియోజకవర్గాల పరిధిలో 50 శాతం ప్రక్రియ పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, రోజువారీ ప్రగతిని తనకు నివేదించాలని ఆదేశించారు. బీ.ఎల్.ఓలకు సహకారం అందించేలా వీ. ఓ. ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో కూడిన వారిని వాలంటీర్లుగా నియమించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఓటర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు సరైన విధంగా పూరించడంలో వారికి సహకరించాలని హితవు పలికారు. ప్రతి బీ.ఎల్. ఓ వద్ద ఫొటోలతో కూడిన ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. వివరాల పరిశీలన సమయంలో అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగాజాబితాను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ జాబితాపై రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బీ.ఎల్. ఏలు స్థానికంగా అందుబాటులో ఉంటూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు బీ.ఎల్.ఓలకు తగిన సహకారం అందించాలని అన్నారు. ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఎన్యూమరేషన్ ఫారంలు సేకరిస్తూ బీఎల్ లకు అందించాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలు అందించే విషయంలో ఓటర్లు తాత్సారం చేయకుండా, వెంటనే ఫారాలను వివరాలతో నింపి బీ.ఎల్.ఓలకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయలక్ష్మి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికతో కృషి చేయాలి

◆ అదనపు కలెక్టర్ నగేష్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 10 (జన సంఘర్షణ)

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్‌లు స్థానిక అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.గురువారం జిల్లాలోని నర్సాపూర్, తూప్రాన్ డివిజన్‌లలోని 248 గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులందరితో నర్సాపూర్‌లోని బేబీ ఆర్ ఐ టి లో గ్రామ పంచాయతీ అభివృద్ధి సమగ్ర ప్రణాళికిక, వి వి బి జి రాంజీ, జల సిరి, ఓ ఎస్ ఆర్, ఎస్ డబ్ల్యూ ఎం నియమాలు, 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు, ఇతర ముఖ్యమైన అంశాలపై ఒక రోజు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమానికి జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డిఎల్పిఓ తూప్రాన్ డి ఎల్ పి ఓ నర్సాపూర్, తూప్రాన్, నరసాపూర్ మండలాల ఎంపీడీవోలు, ఎంపీలు, అందరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ నగేష్ హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో సర్పంచ్ లు, వార్డు సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అందుబాటులో ఉన్న వనరులతో పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు లభించే 15వ, 16వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు, పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, వి బి జి రామ్ జీ పథకం తదితర వనరులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జంతు పునరుత్పత్తి నియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పశువైద్య శాఖ ద్వారా శస్త్రచికిత్సలు, యాంటీ రేబిస్ టీకాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని, గ్రామ పంచాయతీలు కుక్కలను పట్టుకోవడం, సంరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని తెలిపారు. మురుగునీటి వ్యవస్థలు, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ హాళ్లు, త్రాగునీటి సరఫరా, సౌర విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పనులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక నిధులు అందుబాటులో ఉన్నాయని, ఆయా పథకాల మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనలు రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఉపాధి హామీ, విబి జి రామ్ జీ పథకాల క్రింద చేపట్టిన పనులకు చెల్లింపులు నిర్ణీత గడువులో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులు, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, సకాలంలో సమర్పించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులను ప్రజా ప్రయోజనాల కోసమే వినియోగించాలని, నిధుల దుర్వినియోగం, మళ్లింపు జరిగినట్లయితే సంబంధిత




పంచాయతీ కార్యదర్శులు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాల భవనాలు, ఇతర ప్రాధాన్యత కలిగిన మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి, పరిపాలనా అనుమతులు జిల్లా యంత్రాంగం నుంచి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు కూరగాయల సాగు కోసం పందిళ్ల ఏర్పాటు, బీటీ రహదారులు, మ్యాజిక్ డ్రైన్లు, సౌర విద్యుత్ ఆధారిత వీధి దీపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని, అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ లు చొరవ తీసుకుని గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

◆ భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ

కామారెడ్డి బ్యూరో /జూలై 10/(జన సంఘర్షణ)

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా







ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.కామారెడ్డి జిల్లా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, కామారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, ఎన్నికల విభాగం సూపరిండెంట్ రాజేశ్వర్. ఎన్నికల విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఓ స్వప్న సెలవు మళ్లీ పొడిగింపు..బదిలీ కోసమేనా..

◆ నిజామాబాద్ ఎక్సైజ్ శాఖలో ముదురుతున్న లీవు లొల్లి

◆ ఈఎస్ మల్లారెడ్డి రిమాండ్ పరిణామాలపై గుసగుసలు..

నిజామాబాద్ ప్రతినిధి/జూలై 10/(జన సంఘర్షణ)


జిల్లా ఎక్సైజ్ శాఖలో ఏసీబి దాడులతో గత కొద్దిరోజులుగా రేగుతున్న దుమారం మరింత ముదురుతోంది. అవినీతి నిరోధక (ఏసీబీ) దాడుల్లో ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మల్లారెడ్డి పట్టుబడి,రిమాండ్కు వెళ్లిన తదనంతర పరిణామాలు శాఖలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిజామాబాద్ నగర ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ఎచ్), సీఐ స్వప్న సుదీర్ఘ సెలవుపై వెళ్లడం, తాజాగా ఆమె తన సెలవును మళ్లీ పొడిగించుకోవడం జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**'మామూళ్ల చిట్టా కలకలం.. సీఐ వైపే 3..!**

ఇటీవలి కాలంలో సామాజిక మాధ్యమాలతోపాటు పలు పత్రికలలో, ప్రధాన వార్తా ఛానళ్లలో ఒక 'చేతిరాత చిట్టా'కు సంబంధించిన వివరాలు ప్రముఖంగా ప్రసారమై హల్చల్ చేశాయి. అక్రమార్కుల నుంచి వసూలు చేసిన లంచాల వివరాలు ఆ చిట్టాలో ఉన్నట్లు తెలుస్తుండగా..ఈ వ్యవహారంలో సదరు చేతిరాత సిఐ స్వప్నదేనంటూ గట్టిగా ప్రచారం సాగుతోంది. గతంలో స్మగ్లర్ల కారు దాడిలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృత్యువాత పడిన దారుణ ఘటన మళ్లీ ఈ అవినీతి వ్యవహారాల వల్ల తెరపైకి వచ్చింది.జిల్లా ఎక్సైజ్ శాఖ ప్రతిష్ట ఇలా పూర్తిగా మసకబారడానికి సిఐ స్వప్న వ్యవహార శైలే మూలకారణమంటూ, తోటి సిబ్బంది అంతర్గత సంభాషణల్లో వ్యాఖ్యానిస్తుండటం విశేషం.మాముళ్ల రాతతో కూడిన చిట్టా కాపీ ఫోరెన్సిక్ ల్యాబుకు పంపితే గాని అవినీతి అసలు రహస్యం తేలేటట్లు లేదని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**మళ్లీ లీవ్ పొడిగింపు..బదిలీ వ్యూహమేనా..?**

గత 15 రోజులుగా వ్యక్తిగత కారణాలంటూ సెలవుపై ఉన్న సీఐ స్వప్న,వాస్తవానికిబుధవారంతో ముగిసి గురువారం రోజున తిరిగి విధుల్లో చేరాల్సి ఉందనే ప్రచారం జరిగింది.కానీ,అనూహ్యంగా జులై 09 గురువారం నాడు ఆమె తన లీవ్ను మరో వారం రోజుల పాటు పొడిగించుకున్నట్లు ఆమె స్థానంలో ఇంచార్జిగా కొనసాగుతున్న ఎస్సై గంగాధర్ తెలిపారు. ఏసీబీ నిఘా తీవ్రంగా ఉన్న సమయంలో, అందునా శాఖలో ఇంత పెద్ద దుమారం రేగుతున్నప్పుడు ఒక బాధ్యతాయుతమైన అధికారిణి పదే పదే విధులకు దూరం కావడంపై అందరిలో పలు రకాల తీవ్ర అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆమె అసలు తిరిగి విధుల్లో చేరుతుందా? లేదా అనే సందేహాలను ఎక్సైజ్ సిబ్బందే అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. కాగా, తనపై వస్తున్న కథనాలు,ఏసీబీ భయంతోనే ఇక్కడి నుంచి చేయించుకునేందుకు ఆమె ప్రయత్నాలు సాగిస్తున్నారని,బదిలీ అయ్యేంతవరకు విధుల్లో





చేరకపోవచ్చనే పుకార్లు కూడా ఎక్సైజ్ వర్గాల్లో బలంగా షికార్లు చేస్తున్నాయి.

**శాఖ ప్రక్షాళనకు ప్రజల డిమాండ్**

ఏసీబీ దాడులు, ఉన్నతాధికారుల రిమాండ్లు, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మాముళ్ల చిట్టాలు, మహిళా సీఐ సుదీర్ఘ సెలవులు.వీటన్నింటినీ గమనిస్తున్న స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, జిల్లా ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న పరిణామాలపై, లీవుల వెనుక ఉన్న అసలు కారణాలపై సమగ్ర విచారణ జరిపించి,శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని,శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## మహిపాల్ మృతి కేసు.. భార్య, ప్రియుడికి రిమాండ్


బోధన్/జూలై 10/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా బోధన్ పరిధి అంబం గ్రామానికి చెందిన మహిపాల్ (28) అనుమానాస్పద మృతి కేసును ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. భార్య వివాహేతర సంబంధం వల్లే మహిపాల్ ఆత్మహత్య చేసుకున్నాడని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు చెప్పారు. మృతుడి భార్యతోపాటు, ఆమె ప్రియుడిని పోలీసులు బోధన్ మేజిస్ట్రేట్ ముందు గురువారం రాత్రి హాజరుపరచగా, న్యాయస్థానం వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## సర్పంచ్ మృతి.. గ్రామంలో విషాదఛాయలు

నిజామాబాద్/జులై 10/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ సర్పంచ్ బెజ్జరపు పావని (32) మరణించిన విషయం తెలిసిందే. అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ కలిసి మెలిసి ఉండే ఆమె గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలిసిన వెంటనే చుట్టుపక్కల గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్థానికులు పెద్దసంఖ్యలో వచ్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలుస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

భద్రాచలం/జులై 10/(జన సంఘర్షణ)




భద్రాచలం రాముడిపై ఆన వేసి చెబుతున్నా, వచ్చే కురుక్షేత్రంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కౌరవ కుటుంబాన్ని పాతాళానికి తొక్కుతామని, పాపాల భైరవుడిని ఫాంహౌస్కే పరిమితం చేశామని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణలో ఎంపీ సీట్లు 25కు, అసెంబ్లీ స్థానాలు 182కు పెరుగుతాయన్నారు. 2028 డిసెంబర్లో కాకుండా, 2029 జూన్లోనే ఎన్నికలు వస్తాయని.. పెరిగే 182 సీట్లలో 117 స్థానాలు గెలిచి కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు.

## నేత్రదానం చేయండి

◆ అన్నిటిలో గొప్పదానం మరియొకటి ఏది లేదు మరొకరికి కంటి చూపు ఇవ్వండి.

◆ మల్లాది రామా రాణి నేత్రాలు దానం చేసిన ఆమె కుమారులు

పోతంగల్/జూలై 10/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లాపోతంగల్ మండలం చేతన్ నగర్ గ్రామానికచెందిన మల్లాది రామరాణి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. అయితే రామారాణి కుమారులు రాంబాబు తన తల్లి నేత్రాలు దానం చేస్తానని బీర్కూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ సీతలే రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే రమేష్ స్పందించి ఈ విషయాన్ని బోధన్ లైన్స్ క్లబ్ వారికి సమాచారం అందించారు.

## మెదక్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోధనేతర సిబ్బంది

◆ నైట్ వాచ్ ఉమెన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలి.

◆ కస్తూబా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ కవిత తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 10 (జన సంఘర్షణ)




మెదక్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోధనేతర సిబ్బంది - నైట్ వాచ్ ఉమెన్-01 నియామక ప్రక్రియలో భాగంగా, నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ కొరకు దరఖాస్తులు కోరనైనది. మెదక్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం. స్పెషల్ ఆఫీసర్ కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్ దరఖాస్తు పై ఆమె మాట్లాడుతూ.. 15/07/2026. నాటికి 18-45 సంవత్సరాలు ఉండి పదోతరగతి లో ఉత్తీర్ణత సాధించిన అర్హత కలిగి, ఆసక్తి గల వారు మెదక్ మండలానికి చెందిన బి మహిళా అభ్యర్థులు, మెదక్ లోని కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం నందు 13/07/2026, 14/07/2026 న ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అభ్యర్థులు, దరఖాస్తులు మరియు సంబంధించిన ధ్రువపత్రాలు సమరించవలెను. అని వివరించారు. ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్కు సంప్రదించగలరు 9494405346.

.

# 'ఎఫ్ ఎల్ ఎన్ మిత్ర' యాప్ రూపకర్త ఉపాధ్యాయుడు బృంగి ప్రసన్నకుమార్‌కు సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ ఉషారాణి అభినందనలు

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10 (జన సంఘర్షణ)**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల్లో పునాది అక్షరాస్యత సంఖ్యాజ్ఞానం అభివృద్ధికి కృత్రిమ మేధస్సు ఆధారంగా రూపొందించిన "ఎఫ్ ఎల్ ఎన్ మిత్ర" మొబైల్ యాప్ రూపకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బృంగి ప్రసన్నకుమార్ను నేడు హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ ఎ. ఉషారాణి అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల అభివృద్ధికి కృత్రిమ మేధస్సును వినియోగిస్తూ రూపొందించిన ఎఫ్ ఎల్ ఎన్ మిత్ర యాప్ ఒక వినూత్న ప్రయత్నమని ప్రశంసించారు. నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి-2020), ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల అభ్యాస స్థాయిని గుర్తించి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా కార్యకలాపాలు, ప్రశ్నలు, గేమ్స్ అందించే ఈ యాప్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ మిత్ర యాప్‌లో 1 నుండి 5వ తరగతి వరకు తెలుగు, ఆంగ్లం,



గణితం అంశాలకు సంబంధించిన నైపుణ్యాధారిత అభ్యాస మాడ్యూల్స్, ఏ.ఐ ఆధారిత ప్రశ్నలు, ఇంటరాక్టివ్ గేమ్స్, వర్క్‌షీట్లు, పఠన గ్రహణం, మౌఖిక పఠన నైపుణ్యం (ఓ ఆర్ ఎఫ్), లేఖన సామర్థ్యం, పదసంపద, కథా నిర్మాణం, గణిత భావనలు, సంఖ్యాజ్ఞానం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, తక్షణ ఫీడ్‌బ్యాక్, ప్రగతి విశ్లేషణ, వ్యక్తిగతీకరించిన అభ్యాస మార్గదర్శకత వంటి ఆధునిక సౌకర్యాలు పొందుపరిచినట్లు వివరించారు. ఎటువంటి కార్పొరేట్ లేదా వాణిజ్య సంస్థల సహకారం లేకుండా, స్వంత ఆర్థిక వనరులతో, స్వీయ పరిశోధన ద్వారా ఈ యాప్‌ను అభివృద్ధి చేయడం అభినందనీయమని జాయింట్ డైరెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను సాంకేతికతతో మరింత బలోపేతం చేయాలనే ఉపాధ్యాయుల ఆలోచనలకు ఈ తరహా ఆవిష్కరణలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా బృంగి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ అభ్యాస అవకాశాలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఎఫ్ ఎల్ ఎన్ మిత్ర యాప్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రత్యేక లాగిన్ వ్యవస్థతో సమగ్ర విద్యా వేదికగా ఈ యాప్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి రాజు సమగ్ర శిక్ష అధికారులు, బృంగి ప్రసన్నకుమార్‌ను అభినందిస్తూ, ఎఫ్ ఎల్ ఎన్ మిత్ర యాప్ ప్రభుత్వ ప్రాథమిక విద్యలో డిజిటల్ అభ్యాసాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే వినూత్న ఆవిష్కరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

---

# చేగుంట మండలం పోలంపల్లి గ్రామపంచాయతి కొండి రాజ్యలక్ష్మి సర్పంచ్ సస్పెన్షన్

- **తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం 37(1) (ii) (iii) (iv) లలో అధికారాలను దుర్వినియోగం.**
- **హరితహారంలో నాటిన మొక్కలను సర్పంచ్ భర్త నరికినారని, గ్రామపంచాయతీ ఫర్నిచర్ ధ్వంసం, మరుగుదొడ్లు కూల్చివేత**
- **ఎలాంటి అనుమతులు లేకుండా పంచాయతీకి తాళం వేయడం అభియోగం.**
- **తూప్రాన్ డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ నివేదిక ఆధారంగా చర్యలు.**
- **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 10: (జన సంఘర్షణ)**

చేగుంట మండలం పోలంపల్లి. గ్రామపంచాయతి శ్రీమతి కొండి రాజ్యలక్ష్మి సర్పంచ్ సస్పెన్షన్ పై జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ మాట్లాడుతూ.. డివిజనల్ పంచాయతీ అధికారి తూప్రాన్ సమర్పించిన నివేదిక ప్రకారం సర్పంచ్ భర్త కొండి స్వామి గ్రామ పంచాయితీ పరిధిలో గల హరితహరంలో నాటిన మొక్కలను సర్పంచ్ భర్త నరికినారని, గ్రామ పంచాయితీ ఫర్నిచర్ ధ్వంసం చేసినారని, ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామపంచాయితీ టాయిలెట్స్ కూల్చివేసినారని, గ్రామ పంచాయతీకి తాళంవేసి నారని, పాలక వర్గం సమావేశాలలో పాల్గొంటున్నారని స్పష్టముగా నివేదిక ఆధారంగా తెలియుచున్నది. కొండి రాజ్యలక్ష్మి సర్పంచ్ గ్రామ పంచాయతీ పోలంపల్లి పేరుతో తన భర్త కొండి స్వామి సర్పంచుగా వ్యవహరిస్తున్నారని స్పష్టంగా తేటతెల్లమవుతుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం 37(1) **(ii) (iii) (iv)** లలో పేర్కొనినట్లు సర్పంచ్ తనలో విహితమై వున్న తన అధికారములను లేదా తన స్థితిని దుర్వినియోగం చేసినారని, తన విధులను నిర్వహించుటలో చెడు నడవడికతో ఉన్నారని నిర్ధారణ అయినందున తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టము 2018 లోని సెక్షన్ 37(5) ప్రకారము కొండి రాజ్యలక్ష్మి సర్పంచ్ గ్రా.పం. పోలంపల్లి, మండలం చేగుంట గారిని (06) ఆరు మాసములకు తాత్కాలికముగా తొలగించనైనది (సస్పెండ్). చేయనైనది. అని పేర్కొన్నారు. ఈ సస్పెన్షన్ కాలంలో



పోలంపల్లి. గ్రామపంచాయతి కొండి రాజ్యలక్ష్మి తాత్కాలికముగా తొలగించబడిన వ్యక్తి తన పదవీ అధికారములను వినియోగించుటకు, కర్తవ్యములను నిర్వర్తించుటకు అర్హత ఉండదు. అవిశ్వాస తీర్మాణం కొరకైన సమావేశమునకు తప్ప, సంబంధిత గ్రామ పంచాయతీ సమావేశములలో పాల్గొనుటకు అర్హులు కారు అని తెలిపారు.

---

# రాష్ట్రంలో రైతుల కళ్ళల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదం

- **వ్యవసాయం దండగ కాదు.. పండుగ చేయడమే లక్ష్యంగా పని చేస్తుంది ప్రజా ప్రభుత్వం.**
- **తొమ్మిది రోజుల్లో రూ.9.000 కోట్లు రైతుల ఖాతాల్లో..**
- **ఈబిపట్టాదారు పాస్ పుస్తకాలు జారి చేసిన సీఎం**
- **రైతు ఆశీర్వాద సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి**

**ఖమ్మం/జూలై 10/(జన సంఘర్షణ)**







రాష్ట్రంలోని రైతుల కళ్లల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆశీర్వాద సభా వేదికగా అశేషంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి చెప్పారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ, వాకిటి శ్రీహరి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గడిచిన 9 రోజుల్లో రూ. 9,000 కోట్ల మేరకు 73.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా చెల్లించిన సందర్భంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించారు. సభా వేదికగా రైతు భరోసా చివరి విడతగా 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 1009.15 కోట్ల నిధులను విడుదల చేయడంతో పాటు రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసే కార్యక్రమానికి ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. రైతులకు వ్యవసాయం పండుగ చేయాలని, రైతులు రాజును చేయాలన్న ఆలోచనతోనే గడిచిన 30 నెలల్లో 1 లక్ష 70 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగంపై ఖర్చు చేశామని చెప్పారు. రైతు భరోసా కింద గత ఏడాది జూన్‌లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. 30 నెలల్లో రైతు భరోసా కింద 36,135 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని పెద్దలు చెప్పారని, రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే మా ఆశయమని అన్నారు. రైతు భరోసా, రుణ మాఫీ, బీమా, గిట్టుబాటు ధరలు, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, నష్టపరిహారం.. ఇలా రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన 30 నెలల్లో 1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. సగటున ప్రతి నెలా రూ. 5,500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్రం రూ. 8.11 లక్షల కోట్ల మేరకు అప్పులు ఉండగా, ఎంతో సమయస్ఫూర్తితో రాష్ట్రాన్ని నడిపిస్తూ గత ప్రభుత్వ పథకాలతో పాటు అదనంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలన్నీ కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను ఉదహరించారు. ఎకరాకు రూ. 12 వేలకు పెంచి రైతు భరోసా అందిస్తున్నామన్నారు. 30 నెలల్లో రూ. 80 వేల కోట్ల మేరకు వడ్లను కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వ పథకాలతో పాటు అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు జారీ, సన్నబియ్యం పంపిణీ, 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు అందించడం, బ్యాంకుల లింకేజీతో 60 వేల కోట్ల మేరకు రుణాలు అందించడం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు పండుగ సారెగా ఇందిరమ్మ చీరలు అందించడంతో పాటు ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 67,717 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి అనేక అంశాలను వివరించారు. వచ్చే శాసనసభ ఎన్నికల 2029 మే, జూన్ లో జరుగుతాయని అంచనా వేసిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు, శాసనసభ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో మంత్రిమండలి సభ్యులు అందరూ రోజుకు 18 గంటలు పనిచేస్తారని, తెలంగాణలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమని, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీలు, వెనుబడిన వర్గాలు, మహిళలు, రైతులు, విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా నిలబెడుతామని చెప్పారు. రాష్ట్రంలో మొక్కజొన్న రైతుల కోసం రూ. 3,504 కోట్లు విడుదల చేశారు. అలాగే, పలువురు రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలను అందించి ముఖ్యమంత్రి ఆ కార్యక్రమాన్ని సభా వేదికగా లాంఛనంగా ప్రారంభించారు.

---

# సర్ ఫాములను నింపడం జరిగింది

**బాన్సువాడ/జూలై 10/(జన సంఘర్షణ)**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజక వర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, మాజీ డి సి సి బి ఛైర్మెన్ గొ పోచారం భాస్కర్ రెడ్డి సూచనలతో బూత్ నంబర్ 229 పరిధిలోని 5, 19 వార్డ్ లలో బూత్ ఆఫీసర్ మల్లీశ్వరి మేడం, ఆర్డీవో కార్యాలయం అసిస్టెంట్ రాజు సర్ లకు సహాయంగా బీఎల్ఏ హజారే శంకర్ అన్న , సయ్యద్ ఇలియాస్ అలీ ఆధ్వర్యంలో సర్ ఫాములను నింపడం జరిగింది.

## శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆహ్వానానికి ముఖ్యఅతిథిగా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు లకు ఆహ్వాన పత్రిక అందజేత

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 10 (జన సంఘర్షణ)**



రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 24/07/2026 న జరిగే శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, వారితోపాటు కౌన్సిలర్లు అలాగే యూత్ నాయకులకు ఆహ్వాన పత్రిక ఇవ్వడం అయినది. హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే.

## రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు అంగన్వాడీ టీచర్, హెల్పర్ లకు 18 వేల వేతనం ఇవ్వాలి

- **సీఐటీ యు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జులై 10(జనసంఘర్షణ):**




చర్ల, సిఐటియు ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు 18000 వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న వేతనాలు పెంచలేదని వెంటనే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు 18 వేల వేతనాన్ని ప్రకటించాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నీటి మీద రాతలుగా మారుతున్నాయని విమర్శించారు, ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌కి నిధులు పెంచాలని సిఐటియు డిమాండ్ చేసింది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు నాణ్యమైన యూనిఫామ్ దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ చట్టాన్ని అమలు చేయాలని, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి డిమాండ్ చేశారు, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రానున్న కాలంలో నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు స్వరూప, నాయకురాల్లు కృష్ణవేణి, రాణి, సావిత్రి, చిలకమ్మా,త్రివేణి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## ఏకచక్ర శివాలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

**బోధన్, /జూలై 10:/(జన సంఘర్షణ)**




బోధన్ పట్టణంలోని ప్రసిద్ధ ఏకచక్ర శివాలయంలో ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న కమిటీ సభ్యులను ఆలయ అర్చకులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గణేష్ పంతులు, మహేష్ పంతులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ ఆగంటే లక్ష్మణ్‌రావు పటేల్, ధర్మకర్తలు ఆరుగొండ శంకర్, జక్కం వీరప్ప, సున్నం గంగాధర్, వీరాపురం మౌనిక పోశెట్టిలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో ప్రతి భక్తుడి సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని పరమేశ్వరుని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ముగిసింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శనివారం
11 జులై 2026

## మద్నూర్: హైవేపై యాక్సిడెంట్.. ముగ్గురికి గాయాలు

మద్నూర్/జూలై 10/(జన సంఘర్షణ)



మద్నూర్ మండలం మేనూర్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. మహారాష్ట్రకు చెందిన యాదు, వసంత్, కిషన్ ద్విచక్ర వాహనంపై దెగ్లూర్ వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని వారు తెలిపారు.

## నూతన బాలికల వసతి గృహ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

మద్నూర్/జూలై 10/(జన సంఘర్షణ)




మద్నూర్ మండల కేంద్రంలో గల షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాన్ని సంవత్సరం క్రితం పురాతనమైనందున అధికారులు కూల్చేశారు. కూల్చడానికి రూ.5 లక్షల నిధులు స్పెషల్ ఫండ్ వచ్చినా.. నూతన భవనం నిర్మాణ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ప్రస్తుతం వసతి గృహం లేనందున బాలికలను తాత్కాలికంగా మండల కేంద్రంలోని ఎస్సీ, ఏ బాలుర వసతి గృహానికి మార్చారు. అక్కడున్న హాస్టల్ విద్యార్థులకు మండల కేంద్రంలోని ఎస్సీ స్పెషల్ హాస్టల్లో నివాసం కల్పించారు. రెండు రాష్ట్రాల విద్యార్థులు ఒకే చోట ఉన్నందున గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు వాపోయారు. కూల్చేసిన షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహం స్థానంలో వెంటనే నూతన భవనాన్ని నిర్మించి, పేద విద్యార్థులకు భవితకు బంగారు బాటలు వేయాలని స్థానికులు, విద్యార్థుల తలిదండ్రులు, ఉపాధ్యాయ బృందం ప్రభుత్వాన్ని కోరింది.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మద్నూర్/ జూలై 10/( జన సంఘర్షణ)





రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డోంగ్లీ కాంగ్రెస్ మండలాధ్యక్షులు గజానంద్ దేశాయ్ అన్నారు. రైతు భరోసా నిధులు సకాలంలో వ్యవసాయదారులు ఖాతాలలో జమచేసిన సందర్భంగా డోంగ్లి మండల కేంద్రంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిలకడగా లేకున్నా రైతులకు సకాలంలో రైతుబంధు నిధులు విడుదల చేసి రేవంత్ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజానంద్ దేశాయ్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేశ్ పటేల్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బాచవార్ లక్ష్మణ్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ ప్రముఖులు, వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## కంది పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

మద్నూర్/ జూలై 10/( జనసంఘర్షణ)



మండల పరిధిలోని మేనూర్ రైతు వేదికలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్, వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో అధికారులు 125 మంది రైతులకు ఔ=+వ97 విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కందిలో రైసోబియం, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు వంటి మేలైన మేలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రుద్రూర్ సీనియర్ సైంటిస్ట్ హెడ్ డాక్టర్ కె. ఇందుధర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి వి. రాజు, విస్తరణాధికారి విశాల్, గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

- రాబోయే పండుగల నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి
- పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి
- చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ
- అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు

ఆర్మూర్/జూలై 10/(జన సంఘర్షణ)

శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై లి నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమీక్షా సమావేశం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ యందు నిర్వహించగా ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్.హెచ్. ఓ లు, ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా, పేకాట, గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, రౌడీషీటర్లు, పాత నేరస్తులు, బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఆర్మూర్ సబ్ డివిజన్ నిర్మల్, జగిత్యాల జిల్లా సరిహద్దు వరకు ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని, అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట, గుట్కా, ఇసుక, ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని, రోడ్డు ప్రమాదాల నివారణకు



ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే, స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్, త్రిబుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి, సి.సి.ఆర్.బి ఏ.సి.పి గురునాయుడు, సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య , ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ పి. సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ రూరల్ సి.ఐ జాన్ రెడ్డి, భీంగల్ సి.ఐ సత్యనారాయణ గౌడ్, కమ్మర్ పల్లి ఎస్సై సతీష్, యర్గట్ల ఎస్సై రాజేశ్వర్, మోర్తాడ్ ఎస్సై పి.రాము, భీంగల్ ఎస్సై తిరుపతి, మెండోరా ఎస్సై సుహాసిని, ముప్కల్ ఎస్సై కిరణ్ పాల్, బాల్కొండ ఎస్సై శైలేందర్, వేల్పూర్ ఎస్సై .సంజీవ్, నందిపేట ఎస్సై వినయ్, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 10 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో రామాయంపేట కమిషనర్ రవీందర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి వినియోగం, వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ క్రమంలో నిబంధనలు ఉల్లంఘించిన పలు షాపులకు ఫైన్ విధించారు.

## రుద్రూర్లో రక్తదాన శిబిరం

రుద్రూర్/జూలై 10/(జన సంఘర్షణ)




రుద్రూర్ లయన్స్ క్లబ్, దాత్రిశ్రీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సహకారంతో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రుద్రూర్లోని శశిరేఖ ఫంక్షన్ హాల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రుద్రూర్ ఎస్సై మనోజ్కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతల నుంచి మొత్తం 28 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. లయన్స్ క్లబ్, దాత్రిశ్రీ ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మీఓటు-మీ బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: తహశీల్దార్

మద్నూర్ /జూలై 10/( జన సంఘర్షణ)



ఎస్ఐఆర్ పై ప్రజలకు వస్తున్న సందేహాలను నివృత్తి చేసేందుకు రేపు మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలో మీఓటు-మీబాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని మద్నూర్ తహశీల్దార్ ఎండీ ముజీబ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాంధీచౌ నడిమి హనుమాన్ మందిరం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమంలో స్తానికులందరూ పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## న్యాయవాదులు వృత్తితో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి

- ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి జె.వి.ఎన్. భారత

నిజామాబాద్ అర్బన్,/జూలై 10/(జన సంఘర్షణ)




న్యాయవాదులు తమ వృత్తి తో పాటు ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి జె.వి.ఎన్. భారత లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి 250 మందికి పైగా బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు హాజరై ఉచిత వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి న్యాయవాదులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ రావు మాట్లాడుతూ.. బార్ సభ్యుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెడికవర్ హాస్పిటల్స్ ఈ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co